జీడి రైతులు అప్రమత్తంగా ఉండాలి

కొయ్యూరు: జీడితోటల రైతులు అప్రమత్తంగా ఉండాలని సీఐ స్వామినాయుడు సూచించారు. కినకపర్తి పంచాయతీ చుట్టుబంద, భీమవరంలో ఆయన మంగళవారం జీడిరైతులతో సమావేశమయ్యారు. ఇటీవల కాలంలో జీడితోటల్లో ఎండిన ఆకులు కాలిపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఎండిన ఆకులను ఒక చోట పోగుగా వేసి మంటలు పెడితే ప్రమాదాలు జరగవని తెలిపారు.































ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్‌ను గెలిపించండి

పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి


ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

గూడెంకొత్తవీధి: వైఎస్సార్‌సీపీ బలపరిచిన ఉత్తరాంధ్ర పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి .సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి కోరారు. నియోజకవర్గ పరిశీలకుడు చొక్కాకుల వెంకటరావు ఆధ్వర్యంలో దావనాపల్లి, రింతాడ ప్రాంతాల్లో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు మత్స్యారాస వెంకటలక్ష్మి, ఎంపీపీ బోయిన కుమారి, వైస్ ఎంపీపీలు ఆనంద్, దేవుడు, పార్టీ మండలాధ్యక్షుడు లక్ష్మణ్, సచివాలయ కన్వీనర్ కృష్ణమూర్తి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ, సర్పంచ్‌లు కృష్ణవంశీ, నాగులమ్మ పాల్గొన్నారు.

తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన


ఆశాలకు కిట్లు అందజేస్తున్న డీటీసీవో డాక్టర్ విశ్వేశ్వరనాయుడు

జి.మాడుగుల: స్థానిక పీహెచ్‌సీలో పుట్టిన బిడ్డలకు తల్లి పాలు తాగించటం (ఏఎన్‌సీ బ్రెస్ట్ ఫీడింగ్)పై శిక్షణా కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా తల్లిపాల ఆవశ్యకత గురించి డీటీసీవో డాక్టర్ టి. విశ్వేశ్వరనాయుడు వివరించారు. ఆశ కార్యకర్తలకు కిట్లు పంపిణీ చేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి టి. శశికాంత్, ఎంపీహెచ్ ఈవో ఎస్. ప్రకాష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులకు వ్యక్తిగత శుభ్రత తప్పనిసరి


జడ్డంగిలో విద్యార్థినులకు స్వేచ్ఛ అనే పుస్తకాలను అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

అడ్డతీగల/రాజవొమ్మంగి: చదువుతోపాటు వ్యక్తిగత శుభ్రతపై బాలికల్లో అవగాహన ఉండాలని ప్రోగ్రాం ట్రైనర్ ఎం.మహాలక్ష్మి అన్నారు. ది పాశర్లపూడి రామగంగ ట్రస్ట్ హైదరాబాద్, కాకినాడకు చెందిన పడాల చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం రాజవొమ్మంగి మండలం జడ్డంగి ఉన్నత పాఠశాల, అడ్డతీగల మండలంలోని అడ్డతీగల, గొంటువానిపాలెం జెడ్పీ ఉన్నత, వెదురునగరం వీహెచ్‌పీ ఒరియంటల్ ఉన్నత పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి విద్యార్థినులకు రుతుస్రావ సమస్యల నివారణపై అవగాహన కల్పించారు. ఆయా ట్రస్ట్ సభ్యులు వెంకట ప్రసాద్, అర్షియా, పి.సాయి ఫణికుమార్, వి.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేజీబీవీ బాలికలకు వ్యాసరచన పోటీలు


వ్యాసరచన పోటీలను పరిశీలిస్తున్న బీఎం

కొయ్యూరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక విశాఖ గ్రామీణ బ్యాంకు మేనేజర్ జి. సతీష్‌కుమార్ కేజీవీబీ విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో ఉత్తమ రచనలకు బహుమతులను అందజేశారు. ఎస్‌వో శాంతికుమారి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

ఎంపీపీ శెట్టి నీలవేణి



మాట్లాడుతున్న ఎంపీపీ శెట్టి నీలవేణి

అనంతగిరి: మండలంలో వివిధ శాఖలకు సంబంధించి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎంపీపీ శెట్టి నీలవేణి అన్నారు. ఆమె అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది. ఎమ్మెల్సీ కోడ్ అమల్లో ఉండటంతో తీర్మానాలు చేయలేదు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో పాడైన విద్యుత్ స్తంభాలను తొలగించి, నూతనవి ఏర్పాటు చేయాలని ఆ శాఖ అధికారులకు సూచించారు. జెడ్పీటీసీ గంగరాజు, ఎంపీడీవో శ్రీహర్షిత్, ఈవోపీఆర్డీ మల్లేశ్వరరావు, కో ఆప్షన్ సభ్యుడు మదీనా, పాల్గొన్నారు.

10న ఏఐటీయూసీ జెండా ఎగురవేయాలి

జి.మాడుగుల: జిల్లాలోని 11 మండలాల్లో జీసీసీ ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద ఈ నెల 10న ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ పండుగ నిర్వహించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి. పండుబాబు మంగళవారం తెలిపారు. అల్లూరి జిల్లా ఏర్పడిన మొదటి సారి సంఘ గౌరవాధ్యక్షుడు ఎం మన్మథరావు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

చింతపల్లి రూరల్: స్థానిక సకల దేవతల ఆలయ 14వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు.











